

కరీంనగర్‌రూరల్: నగునూర్‌లో హరితోత్సవంలో పాల్గొన్న ఎంపీపీ లక్ష్మయ్య, తదితరులు




కరీంనగర్‌రూరల్: దుర్శేడ్‌లో మొక్క నాటుతున్న సర్పంచ్ వెంకటమ్మ, తదితరులు

# హరిత నగరంగా తీర్చిదిద్దుతాం

- హరితోత్సవంలో మేయర్ యాదగిరి సునీల్‌రావు
- మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు



మాట్లాడుతున్న మేయర్ యాదగిరి సునీల్‌రావు

కార్పొరేషన్, జూన్ 19: కరీంనగర్‌ను హరిత నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని మేయర్ యాదగిరి సునీల్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నగరంలోని బుల్ సెమెన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన హరితోత్సవానికి ఆయన కలెక్టర్ ఆర్వీ కర్ణన్‌తో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ మాట్లాడుతూ, నగరంలో ఇప్పటికే 13 లక్షలకు పైగా మొక్కలు నాటామన్నారు. ఈ ఏడాది హరితహారం కింద పెద్ద సంఖ్యలో మొక్కలు నాటి సంరక్షించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ స్థలాల్లో పెద్ద సంఖ్యలో బ్లాక్ ప్లాంటేషన్, పట్టణ ప్రకృతి వనాలను ఏర్పాటు చేశామన్నారు. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీల్లో మొక్కలను సిద్ధంగా ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, కమిషనర్ సేవా ఇస్లావత్, కార్పొరేటర్లు గంట కళ్యాణి, వాల రమణరావు, గందె మాధవి, గుగ్గిళ్ల జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

రాంనగర్, జూన్ 19: కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆవరణలో పోలీస్ కమిషనర్ ఎల్ సుబ్బారాయుడు వివిధ విభాగాల అధికారులతో కలిసి మొక్కలు నాటారు. పోలీస్ కమిషనర్ ఎల్ సుబ్బారాయుడు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, సంరక్షించాలని పిలుపునిచ్చారు. డీసీపీ ఎస్ శ్రీనివాస్, అడిషనల్ డీసీపీ ఎం భీంరావు, ఏసీపీలు ప్రతాప్, కాశయ్య, ఎస్‌బీఐ జీ వెంకటేశ్వర్లు, సృజన్‌రెడ్డి, ఆర్‌ఐలు శేఖర్ బాబు, సురేశ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి, జూన్ 19: పట్టణంలో మున్సిపల్ ఆధ్వర్యంలో పలుచోట్ల మొక్కలు నాటారు. మెగా ప్లాంటేషన్ వద్ద మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు ఆయా పాఠశాలల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులతో కలిసి పట్టణంలోని నర్సరీలను సందర్శించారు. పిల్లలకు మొక్కలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్, కౌన్సిలర్లు మానుపాటి వేణుగోపాల్, గండు రాంబాబు, చింతల సత్యనారాయణరెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు ఎండీ ఫకృద్దీన్, నాయకులు గున్నాల రమేశ్, ఎస్కే మునావర్, బాబా, కట్ల సుధాకర్, మెప్మా అధికారి మల్లీశ్వరి, సంధ్యారాణి, ఆర్పీలు మంజుల, లత, పర్యావరణ ఇంజినీరు రమేశ్, మున్సిపల్ సిబ్బంది, ప్యారడైజ్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని ఎలగందుల గ్రామంలో ఎంపీపీ పిల్లి శ్రీలత-మహేశ్‌గౌడ్, ఆబ్కారీ శాఖ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు ఈత మొక్కలు నాటారు. మండలంలోని వన సేవకులను సన్మానించారు. ఎలగందుల గ్రామంలో గౌడ కులస్తులకు మూడెకరాల స్థలాన్ని కేటాయించిన మంత్రి గంగుల కమలాకర్‌కు ప్రజాప్రజాప్రతినిధులు, గౌడ కులస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ ఎల్దండి షర్మిల-ప్రకాశ్, ఎక్సైజ్ సీఐ, ఎస్‌ఐలు, గౌడ సంఘం సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, వన సేవకులు తదితరులు పాల్గొన్నారు.


కరీంనగర్ రూరల్, జూన్ 19: మండలంలోని నగునూర్ గ్రామంలో ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, సర్పంచ్ ఉప్పుల శ్రీధర్, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు మొక్కలు నాటారు. ఎంపీడీవో జగన్‌మోహన్ రావు, వైస్ ఎంపీపీ వేల్పుల నారాయణ, ఎంపీటీసీ సాయిల వినయ్‌సాగర్, పంచాయతీ కార్యదర్శి మల్లయ్య, ఏపీవో శోభ, ఉపాధిహామీ సిబ్బంది పద్మ, కస్తూరి శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, బోనగిరి ఆంజనేయులు, బాబు, కిరణ్, సాయి, లక్ష్మి, ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. దుర్శేడ్‌లో సర్పంచ్ గాజుల వెంకటమ్మ, ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్‌రావు ఆధ్వర్యంలో గ్రామస్తులు మొక్కలు నాటారు. పంచాయతీ కార్యదర్శి సంజీవరావు, సింగిల్ విండో డైరెక్టర్ గాజుల అంజయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు. ఎలబోతారంలో సర్పంచ్ కట్ల లక్ష్మి ఆధ్వర్యంలో హరితహారం ర్యాలీ తీశారు. రోడుకు ఇరువైపులా మొక్కలు నాటారు. పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు. చెర్లభూత్కూర్‌లో సర్పంచ్ దబ్బెట రమణారెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఎంపీటీసీ బుర్ర తిరుపతి గౌడ్, పంచాయతీ కార్యదర్శి వాజీద్, వార్డు సభ్యులు సరస్వతి, ఆకుల పద్మ, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న కలెక్టర్ ఆర్వీ కర్ణన్



కొత్తపల్లి: ఎలగందులలో మొక్క నాటుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



కరీంనగర్‌రూరల్: ఎలబోతారంలో ర్యాలీ తీస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు

## పుస్తకావిష్కరణ

కమాన్‌చౌరస్తా, జూన్ 19: పద్యం బతికితేనే సంస్కృతి బతుకుతుందని, ఆ సంస్కృతి జీవన సారమని అదనపు కలెక్టర్ జీవీ శ్యాంప్రసాద్ లాల్ పేర్కొన్నారు. నగరంలోని బ్రాహ్మణ సంఘంలో సోమవారం సాహితీ రత్న డాక్టర్ గండ్ర లక్ష్మణరావు రచించిన 'శ్రీ శివా!' గ్రంథావిష్కరణ సభ నిర్వహించగా, ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గండ్ర లక్ష్మణరావు పద్య సాహిత్యానికి చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. పద్య కవితా సదస్సు అధ్యక్షుడు రామక విఠల్ శర్మ సభాధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో గిరిజా మనోహర్ బాబు గ్రంథ పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో నేదునూరి వామన్ రావు, కే రామకృష్ణ, డాక్టర్ జీ లక్ష్మీనారాయణ, జీవీ కృష్ణమూర్తి, గాజుల రవీందర్, కేఎస్ అనంతాచార్య, రాజా రామ్మోహన్ శర్మ, బీఎన్ ఆర్ శర్మ, కొత్త అనిల్, స్తంభంకాడి గంగాధర్, జీవీ కృష్ణమూర్తి, కుందావజ్జల కృష్ణమూర్తి, దహెగాం సాంబమూర్తి, దాస్యం సేనాధిపతి, తదితరులు పాల్గొన్నారు.

## స్టేషన్‌హౌస్ ఆఫీసర్‌గా ట్రైనీ ఐపీఎస్



బాధ్యతలు స్వీకరించిన మహేశ్ బీ గీతే

చొప్పదండి, జూన్19: చొప్పదండి పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా ట్రైనీ ఐపీఎస్ మహేశ్ బీ గీతే సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఐపీఎస్ ట్రైనింగ్‌లో భాగంగా మూడు నెలలపాటు స్టేషన్‌హౌస్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తారు. బాధ్యతలు చేపట్టిన ట్రైనీ ఐపీఎస్‌ను సీఐ రవీందర్, ఎస్‌ఐ ఉపేంద్రాచారి మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ట్రైనీ ఐపీఎస్ మాట్లాడుతూ, మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన హరితహారంలో సీఐ, ఎస్‌ఐతో కలిసి మొక్కలు నాటారు.

## జిల్లా రిజిస్ట్రార్‌ను కలిసిన టీఎన్జీవోస్ నాయకులు

కొత్తపల్లి, జూన్ 19: టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు సోమవారం జిల్లా రిజిస్ట్రార్ జెర్రిపోతుల ప్రసూనను మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ నాయకులకు రిజిస్ట్రార్ శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ సంఘం అసోసియేట్ అధ్యక్షుడు రాగి శ్రీనివాస్, కోశాధికారి ముప్పిడి కిరణ్‌కుమార్‌రెడ్డి, రూరల్ అధ్యక్షుడు మారుపాక రాజేశ్ భరద్వాజ్, జిల్లా నాయకులు రాజేశ్వరరావు, రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ అధ్యక్షుడు తమ్మాడి పీటర్, కార్యదర్శి కేతిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, భాస్కర్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక

కొత్తపల్లి, జూన్ 19: బెంగళూర్‌లో ఈనెల 21 నుంచి నిర్వహించే సీనియర్ వాటర్ పోలో పోటీలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన కీర్తి సాయి తేజ, టీ శ్రీజ ఎంపికైనట్లు జిల్లా యువజన, క్రీడాశాఖాధికారి కీర్తి రాజవీరు తెలిపారు. క్రీడాకారులను స్విమ్మింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హనుమంతరావు, కృష్ణమూర్తి, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నందెల్లి మహిపాల్, గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి, బేస్‌బాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, స్విమ్మింగ్ క్రీడాకారులు అభినందించారు.

## సహకార సంఘం చైర్మన్, కార్యదర్శికి సత్కారం



సంఘం చైర్మన్, కార్యదర్శిని సన్మానిస్తున్న న్యాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరి

చొప్పదండి, జూన్ 19: పంట, దీర్ఘకాలిక రుణాలను 100 శాతం రికవరీ చేసిన చొప్పదండి సహకార సంఘం చైర్మన్ వెల్మ మల్లారెడ్డి, కార్యదర్శి కళ్లెం తిరుపతిరెడ్డిని కరీంనగర్‌లో జిల్లా కేడీసీసీబీ అధ్యక్షుడు, నాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు సన్మానించారు. సంఘం చైర్మన్ మల్లారెడ్డి మాట్లాడుతూ, సంఘం అభివృద్ధికి సహకరిస్తున్న సభ్యులకు, రుణాలను వసూలు చేస్తున్న సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

కొత్తపల్లి, జూన్ 19: చింతకుంటలోని శాంతినగర్‌కు చెందిన కనకయ్యకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ. 60 వేల ఆర్థిక సాయం మంజూరైంది. సుడా డైరెక్టర్ భుక్యా తిరుపతినాయక్ సోమవారం లబ్ధిదారుకు చెక్కు అందజేశారు. ఆర్థిక సాయం మంజూరుకు కృషి చేసిన మంత్రి గంగుల కమలాకర్‌కు కనకయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## నీటి గుంతలో పడి బాలుడి మృతి

రాంనగర్, జూన్ 19: నగర శివారులోని డ్యాం పరిసర ప్రాంతంలో మట్టి కోసం తీసిన నీటి గుంతలో పడి 14 ఏళ్ల బాలుడు మృతి చెందాడు. కొత్తపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కోతిరాంపూర్‌కు చెందిన ఓర్సు అరవింద్‌కుమార్ (14) జేసీబీపై పని చేసేందుకు వెళ్లాడు. రోజు వెళ్తుండడంతో తల్లిదండ్రులు కూడా అడ్డు చెప్పలేదు. సోమవారం యథావిధిగా వెళ్లిన అరవింద్ పని ప్రదేశంలో ఉన్న నీటి గుంతలో స్నానం చేసేందుకు దిగాడు. లోతు ఎక్కువగా ఉండడంతో గుంతలో మునిగి మృతి చెందాడు. కుటుంబ సభ్యులకు జేసీబీ డ్రైవర్ సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి, పంచనామా నిర్వహించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. బాలుడి తండ్రి రమేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ ఎల్లాగౌడ్ తెలిపారు.

## పోస్టర్ ఆవిష్కరణ

కొత్తపల్లి, జూన్ 19 : జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 24, 25వ తేదీల్లో రాష్ట్ర స్థాయి చదరంగ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు అకాడమీ, డైరెక్టర్లు కంకటి కనకయ్య, కంకటి అనూప్‌కుమార్ పేర్కొన్నారు. పోటీలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జడ్పీ సీఈవో ప్రియాంక ఆవిష్కరించారు. కాగా, కరీంనగర్ బైపాస్ రోడ్డులోని వీ కన్వెన్షన్ హాల్‌లో రాష్ట్రస్థాయి చదరంగ పోటీలు జరుగుతాయన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొనే క్రీడాకారులు ఈనెల 20వ తేదీలోగా పేరు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు సెల్ నంబర్ 83412 06989, 91601 60161లో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో అనూష్ కుమార్, కుమార్, అరుణ్, కంకటి సృజన్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## 27 నుంచి డిగ్రీ పరీక్షలు

కమాన్‌చౌరస్తా, జూన్ 19: శాతవాహన విశ్వవిద్యాలయం (బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ, బీఏఎల్) డిగ్రీ 1, 3, 5వ సెమిస్టర్ (ఆర్-19, బ్యాక్లోగ్స్) పరీక్షలు ఈనెల 27న ప్రారంభమవుతాయని పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ శ్రీరంగప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 1, 5వ సెమిస్టర్ పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మూడో సెమిస్టర్ పరీక్షలు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటాయన్నారు. విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాలల విద్యార్థులు సెమిస్టర్ టైంటేబుల్ యూనివర్సిటీ వెబ్‌సైట్ www.satavahana.ac.in, www.satavahana.in లో చూసుకోవచ్చునని వివరించారు.